నమస్తే తెలంగాణ



**రోడ్డు మీద ధాన్యం కుప్ప..**



హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలం వంగపహాడ్‌లో వడ్లపై తాటిపత్రి కప్పుతున్న రైతు

**కల్లంలో తడిసిన వడ్లు..**



నిజామాబాద్ జిల్లా ఆకులకొండూర్‌లో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఎత్తుతున్న రైతు కుటుంబం

**కొనుగోలు కేంద్రంలో వడ్లు వరదపాలు..**



సిద్దిపేట మార్కెట్‌యార్డులో వరదలో కొట్టుకుపోతున్న ధాన్యాన్ని కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్న మహిళా రైతు



**కష్టాల దోసిలి** | సిద్దిపేట మార్కెట్‌యార్డులో తడిసిన ధాన్యాన్ని ఎత్తుకుంటున్న మహిళా రైతు



**దేవుడే దిక్కు!** | హనుమకొండ జిల్లా మల్లారెడ్డి గ్రామంలో తడిసిన ధాన్యంపై పట్టా కప్పుతున్న రైతు రాజిరెడ్డి

- **తడిసిన ధాన్యం.. తల్లడిల్లిన రైతు**



సిద్దిపేట మార్కెట్‌లో తడిసిన ధాన్యాన్ని చూపుతున్న రైతు

# చెదిరిన కల.. రైతు విలవిల

అకాల వర్షం అన్నదాతకు తీరని నష్టాన్ని మిగిల్చింది. రాష్ట్రంలో శనివారం వివిధ ప్రాంతాల్లో కురిసిన వాన కష్టాలను తెచ్చి పెట్టింది. కల్లాల్లో ధాన్యం తడిసి ముద్దవగా, వరి పొలాలు నేలవాలాయి. కొన్నిచోట్ల వరదనీటికి ధాన్యం కొట్టుకుపోయింది. తమ కండ్ల ముందే ధాన్యపు రాశులను వరదనీరు చుట్టుముట్టడంతో రైతుల హృదయాలు దహించుకుపోయాయి. పుట్టెడు దుఃఖంతో కాపాడుకునేందుకు విశ్వప్రయత్నాలు చేశారు. తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టేందుకు రైతులు నానా అవస్థలు పడ్డారు.



**చివరి ఆశ** | మెదక్ జిల్లా దుబ్బాక మండలం పోతారంలోని కొనుగోలు కేంద్రంలో అకాల వర్షంలో తడిసిన ధాన్యాన్ని ఎత్తుకొంటున్న రైతులు



**చుట్టుముట్టిన వరద** | హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో వర్షం కురుస్తుండటంతో డోజర్‌తో ధాన్యాన్ని కుప్పగా పోస్తున్న రైతు



**ఆశల ఆరబోత** | నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలం అనంతగిరి శివారులో తడిసిన ధాన్యాన్ని ఆరబెట్టిన రైతులు



**కల్లంలో దైన్యం** | నిజామాబాద్ జిల్లా పరిధి ఆకులకొండూర్‌లో కల్లాల్లో నిలిచిన వర్షపు నీరు.. తడిసిపోయిన ధాన్యం బస్తాలు



**వర్షార్పణం** | సిద్దిపేట మార్కెట్‌యార్డులో శనివారం వేకువజామున కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యం



**నేలవాలిన పంట** | మహబూబ్‌నగర్ జిల్లా ధన్వాడ మండలంలో అకాల వర్షాలకు నేలకొరిగిన వరి పంట



**రైతు గోస** | నిజామాబాద్ జిల్లా మాచారెడ్డి మండలం సోమార్‌పేటలో వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరపెడుతున్న రైతు రాములు



**రాలిన ఆశలు** | పెద్దపల్లి జిల్లా ఓదెలలో నేల రాలిన మామిడికాయలను చూపుతున్న రైతు కుమారస్వామి